వైభవం.. పుష్పరథోత్సవం



పుష్పరథంలో దర్శనమిస్తున్న శ్రీఈశ్వరీదేవి

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని శ్రీఈశ్వరీదేవిమఠంలో అమ్మవారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. నాలుగో రోజైన శనివారం పుష్పరథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లోకమాత పుష్పరథంపై ఆశీనులై భక్తులను ఆశీర్వదించారు. జగజ్జననికి మఠాధిపతి శ్రీవీరశివకుమారస్వామి, రాజేశ్వరిదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించారు. గుడి ఉత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా అనుమసముద్రం మండలం కొలను గ్రామానికి చెందిన భువనేశ్వర్ రెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు. నరసనపల్లె బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి పాదరేణువులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అలరించిన సంగీత విభావరి

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీఅన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు నిర్వహించిన సంగీత విభావరి భక్తులను అలరించింది. శెట్టివారిపల్లెకు చెందిన శ్రీరామాంజనేయ మహిళా బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ బీవీ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మఠం సిబ్బంది, అమ్మవారి శిష్యులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో విజయవాడకు చెందిన గుంటమక్కల వెంకటేశ్వరరావు, వైజాగ్‌కు చెందిన గోపిశెట్టి సురేంద్రనాథ్, కడపకు చెందిన మునగా బద్రినాథ్ శ్రేష్ఠి, ప్రకాశం జిల్లా కంభంకు చెందిన తిరువీధి లక్ష్మీరంగయ్యశ్రేష్ఠి, బ్రహ్మంగారి మఠం ముక్కమల్ల భాస్కర్‌రెడ్డి, చెరువుపల్లి ఓంకారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు పింఛన్ ఆసరా



రాజుపాళెం: వెల్లాలలో వైఎస్సార్ పింఛను కానుకను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు



పోరుమామిళ్ల : పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



చియ్యపాడులో పింఛన్ డబ్బులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

రాజుపాళెం : ఏడాదికోసారి రూ.250 పెంచుతామని చెప్పిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పింఛన్ దారులకు వైఎస్సార్ పింఛను కానుక రూ. 3 వేలు చేశారని, ఇది వారికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లాల పుణ్య క్షేత్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ఇతర ప్రజాప్రతినిధులతో కలసి పింఛన్ పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, ఎంపీపీ సలోమి, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రెండవ వైస్ ఎంపీపీ సుబ్బలక్షుమ్మ, వెల్లాల ఆలయ మాజీ చైర్మన్ విజయలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి పాల్గొన్నారు.

సహకార సంఘం భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

రాజుపాళెంలోని పి.టంగుటూరు సహకార సంఘంలోని ఆధునీకరించిన భవనాలను శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి, ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, ఎంపీపీ సలోమి, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనికుమారిలు ప్రారంభించారు. అనంతరం రైతులకు స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలకు సంబంధించి కోటి రూపాయల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

భూమి పూజ

రాజుపాళెం మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని సంజీవరాయ స్వామి ఆలయాన్ని ఎంతో సుందరంగా పునర్నిర్మిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద రెడ్డి అన్నారు. ఆలయ పునఃనిర్మాణానికి దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్, కాంట్రిబ్యూషన్‌తో కలిపి రూ.3.55 కోట్లతో శనివారం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వైఎస్సార్‌పీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

పోరుమామిళ్ల : మండల కాంప్లెక్స్ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సీఎం బాషా ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 14 సంవత్సరాల పాలనకు, జగనన్న నాలుగున్నర సంవత్సరాల పాలనకు తేడా ప్రజలందరూ గమనించాలని కోరారు. బద్వేలు నియోజకవర్గానికి ప్రభుత్వ పథకాల ద్వారా రూ. 2 వేల కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. సభలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సియం బాష, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ కల్వకూరి రమణ మాట్లాడారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాష, సింగల్‌విండో అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీలు ఇస్సాక్, కృష్ణారెడ్డి, మహబూబ్‌పీర్, రవి, ఓబులపతి, కో ఆప్షన్‌మెంబర్ అల్లా తదితరులు పాల్గొన్నారు. సభలో నూతనంగా పెన్షన్ మంజూరయిన వారికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, కళ్యాణ చక్రవర్తి, ముత్యాల ప్రసాద్, బాష, వెంగల్‌రెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు.

జగన్ మాట ఇచ్చాడు.. పింఛను రూ.3వేలు చేశాడు

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పింఛన్ డబ్బులను పెంచుతానని మాట ఇచ్చారని.. ఇచ్చిన మాట మేరకు పింఛన్ డబ్బులను రూ.3వేలకు పెంచారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మండలంలోని చియ్యపాడు గ్రామంలో శనివారం వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ప్రభుత్వం పెంచిన రూ.3వేల పింఛన్ డబ్బులను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోరే జగన్‌ను ఆశీర్వదించండి

ఖాజీపేట : ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం రావులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పెరిగిన పెన్షన్ రూ. 3వేలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరంరెడ్డి తిరిపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, రావులపల్లె సర్పంచ్ శివరామిరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం నాగసేణి, ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్

కడప ఎడ్యుకేషన్ : ప్రజా వినియోగిత సేవల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడప నాగరాజుపేటలోని సీఎస్ఎస్ స్కూల్ మీటింగ్ హాల్‌లో శాశ్వత లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై విద్యాశాఖ డీఈఓ, డిప్యూటీ డీఈఓలు, డీఈఓ సిబ్బంది, సమగ్రశిక్ష సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఈఓ రాఘవరెడ్డి, డిప్యూటీ డీఈఓలు, కడప ఎంఈఓ పాలెం నారాయణ, పర్మనెంట్ లోక్ అదాలత్ సభ్యులు ఎంవీ సుబ్బారెడ్డి, ఆదినారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాకీ జిల్లా జట్టు ఎంపిక

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో శనివారం జిల్లా స్థాయి హాకీ జూనియర్ విభాగం జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హాకీ కడప అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి ప్రెసిడెంట్ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా జట్టు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించనున్న ఏపీ బాలుర జూనియర్ అంతర్ జిల్లాల హాకీ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో హాకీ కడప సెలక్షన్ కమిటీ సభ్యులు ఎం.శేఖర్, సీనియర్ కోచ్ ఆకుల రమేష్‌బాబు, క్రీడా పాఠశాల హాకీ శిక్షకులు అనిల్‌కుమార్, ఖాదర్‌బాషా, అసోసియేషన్ ప్రతినిధులు విలియంరాజ్, ప్రవీణ్‌కిరణ్, ఖాదర్‌మోహిద్దీన్, ఉదయ్‌దీపు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాదం

పులివెందుల : తన సమీప బంధువులైన ఇసీ గంగిరెడ్డి మేనకోడలు తులశమ్మ, ఎద్దుల విష్ణుకుమార్‌రెడ్డిల కుమారుడు డాక్టర్ జగదీశ్వరరెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రియల వివాహ వేడుకలకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, సతీమణి సమతమ్మలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు పలువురు వైఎస్ కుటుంబీకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దంపతులు

స్కూటర్, కారు ఢీకొని ఒకరి మృతి



మృతి చెందిన మహబూబ్‌బీ

దువ్వూరు : మండలంలోని ఇడమడక వద్ద ఉన్న కడప-కర్నూలు జాతీయ రహదారిపై శనివారం స్కూటర్, కారు ఢీకొనడంతో ఒకరు దుర్మరణం చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇడమడక గ్రామానికి చెందిన మహబూబ్ బీ(74) కూరగాయల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుండేది. ఈమెకు భర్త, పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో దువ్వూరులోని గోరి స్వామి దర్గా వద్ద కూరగాయలు కొనుగోలు చేసిన ఆమె నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన పుల్లయ్య అనే వ్యక్తి స్కూటర్‌లో తిరిగి వస్తుండగా కడప నుంచి నంద్యాలకు వెళుతున్న కారు వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో మహబూబ్‌బీ అక్కడికక్కడే మృతి చెందగా, పుల్లయ్యకు కాలు విరిగింది. గాయపడిన పుల్లయ్యను నంద్యాల జిల్లా చాగలమర్రి కేరళ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

నిందితుడికి అరెస్ట్ వారెంట్ జారీ

మైదుకూరు : కాశినాయన మండలం శాంతినగర్‌కు చెందిన చెంచుల విజయ్‌కుమార్ అలియాస్ రాబర్ట్ అనే నిందితుడికి అరెస్టు వారెంట్ జారీ అయినట్టు మైదుకూరు అర్బన్ ఎస్‌ఐ ఘన మద్దిలేటి శనివారం తెలిపారు. ఓ చోరీ కేసులో నిందితుడు కోర్టుకు హాజరు కానందున ప్రొద్దుటూరు అదనపు జిల్లా కోర్టు అతనికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందన్నారు. నిందితుడు ఈనెల 18వ తేదీలోపు ప్రొద్దుటూరు కోర్టు ఎదుట కానీ, మైదుకూరు పోలీసుల ఎదుట కానీ హాజరు కావాలని పేర్కొన్నారు. లేదంటే కోర్టు తీసుకునే చట్టపరమైన చర్యలకు నిందితునిదే బాధ్యత అని ఎస్‌ఐ తెలిపారు.

మోటార్ల వైర్లు చోరీ

అట్లూరు : మండల పరిధిలోని వ్యవసాయ పొలాల్లో మోటార్ల రాగివైర్ల చోరీలు అధికమయ్యాయి. శుక్రవారం రాత్రి అట్లూరు గ్రామానికి చెందిన ఆరెళ్ల సూర్యనారాయణ, పొడమేకల రవి, మాచునూరు వీరారెడ్డిల పొలాలలోని వ్యవసాయ మోటార్లకు సంబంధించిన రాగివైర్లను దొంగలించారు. ముందురోజు వరికుంట, అట్లూరు క్రాస్ రోడ్డులోని పలువురి రైతులకు చెందిన మోటార్ల రాగివైర్లను అపహరించారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. రెండు నెలల క్రితం తంభళ్లగొంది పంచాయతీ పరిధిలోని సోమేశ్వరపురం రైతులు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను పోలీసులకు పట్టించారు. అయినా దొంగతనాలు ఆగడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

పోరుమామిళ్ల : అంగన్‌వాడీలు వినతిపత్రంలో పేర్కొన్న సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. సభ అనంతరం గోవిందరెడ్డి, పార్టీ నాయకులు వెళుతుండగా అక్కడే సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు ఎమ్మెల్సీ రావాలని నినాదాలు చేయడంతో ఆయన వచ్చి వారి వినతిపత్రాన్ని తీసుకున్నారు.

10 సెంట్ల స్థలం కేటాయింపు

ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.40 లక్షలు విలువైన 10 సెంట్ల స్థలాన్ని ప్రొద్దుటూరు ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యాలయానికి కేటాయించారు. దువ్వూరు రోడ్డులోని ఆంజనేయస్వామి విగ్రహానికి సమీపంలో ఈ స్థలం ఉంది. ఆదివారం ఇదే స్థలం ప్రాంగణంలో అసోసియేషన్ నిర్వాహకులు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాచమల్లుకు సన్మాన సభను ఏర్పాటు చేశారు.

డెమో రైలు పొడిగించడం ఆనందదాయకం

ప్రొద్దుటూరు : నంద్యాల నుంచి కడప వరకు నడుస్తున్న డెమో రైలును రేణిగుంట వరకు పొడిగించడం హర్షణీయమని బీజేపీ నాయకులు తెలిపారు. శనివారం నుంచి ప్రారంభమైన ఈ రైలు ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్‌లోకి రాగానే రైలు లోకోపైలెట్‌కు, సిబ్బందికి, ప్రయాణికులకు బీజేపీ నాయకులు స్వీట్లు అందించారు.

చదువుల బాబుకు సత్కారం

ప్రొద్దుటూరు : రాజమహేంద్రవరం గ్రేట్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల్లో ప్రొద్దుటూరుకు చెందిన కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డీకే చదువుల బాబు శనివారం నేటి పిల్లలు, తల్లిదండ్రుల సమస్యలు, పిల్లలను తీర్చిదిద్దడంలో సాహిత్యం పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం చదువుల బాబును ఘనంగా సత్కరించారు.

సామాజిక సాధికార యాత్ర జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

పోరుమామిళ్ల : నియోజకవర్గ కేంద్రం బద్వేలులో సోమవారం జరిగే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ బద్వేలు సీయస్ఐ చర్చి దగ్గర నుండి పోరుమామిళ్ల రోడ్డులోని పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. ర్యాలీలో పాల్గొనేందుకు ప్రతి పల్లె నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీలు తరలిరావాలన్నారు. వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు, మైనారిటీ, వెనుకబడిన వర్గాల వారు సామాజిక యాత్రలో భాగం కావాలని ఆమె పిలుపిచ్చారు. మధ్యాహ్నం సీయస్ఐ చర్చి నుండి ర్యాలీ ప్రారంభమవుతుందని, పోలీస్ దగ్గర 3 గంటలకు బహిరంగసభ జరుగుతుందన్నారు. బహిరంగసభ జయప్రదం చేయాలన్నారు.

పార్టీ నాయకులు కృషి చేయాలి:

బద్వేలులో సామాజిక యాత్ర జరుగనున్న నేపథ్యంలో శనివారం రాత్రి పోరుమామిల్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల మండలాల పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. అన్ని మండలాల నుండి ప్రజలను సమీకరించి భాగస్వాములను చేసేందుకు అందరి కృషి అవసరమన్నారు. ఈ సమావేశంలో నియోజకవరగ సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సియం బాష, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకకు డబ్బు వసూలు చేయడం ఏంటి?

మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు : మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఏ హక్కుతో తన గ్రామంలోని కుందూ నది ఇసుకపై దౌర్జన్యంగా డబ్బు వసూలు చేస్తున్నారో వివరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో రైతులు పంటల నూర్పిళ్ల తర్వాత జీవాలు మేపుకొనేందుకు వేలం వేసేదే పుల్లరి అని తెలిపారు. అయితే ఇందుకు భిన్నంగా వరద మాత్రం దౌర్జన్యంగా నదిలోకి వచ్చే వాహనాల నుంచి తన మనుషులతో డబ్బు వసూలు చేయిస్తూ పుల్లరి పేరు చెబుతున్నారన్నారు. పుల్లరి అంటే ఏమిటో గూగుల్‌లో చూసుకోవచ్చునన్నారు. తాను చెప్పిందే వేదం అని వరద అందరిని నమ్మిస్తుంటాడన్నారు. 84 ఏళ్ల వయసున్న పెద్దాయన టీడీపీ టికెట్ కోసం తాపత్రయ పడుతున్నాడన్నారు. సమావేశంలో కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పారాయణం

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం చేయాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామ చంద్రమూర్తి పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శనివారం విశ్వహిందూ పరిషత్, వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. హిందు జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు లలిత్ కుమార్ మాట్లాడారు. అనంతరం సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో శివశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగార్జునరావు, గో ప్రముఖ్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన వర్క్‌షాప్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో నృత్య తరంగణి కళానిలయం ఆధ్వర్యంలో శనివారం భరత కళ వసంతం పేరుతో కూచిపూడి నృత్యంపై వర్క్‌షాప్ ప్రారంభమైంది. కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ వసంత్ కిరణ్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక, కేరళకు చెందిన కూచిపూడి విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. కళానిలయం నిర్వాహకుడు టి.శ్రవన్ కుమార్ ముందుగా నటరాజ విగ్రహానికి పూజలు నిర్వహించారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన జడ్జి

ఖాజీపేట : మండలంలోని బాలికల సంక్షేమ వసతి గృహం, ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను జిల్లా సివిల్ కోర్టు జడ్జి ఖాజా నిజాముద్దీన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ సిబ్బంది నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదట బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు.

భూమి పూజ

ప్రొద్దుటూరు : చెన్నకేశవస్వామి ఆలయంలో రూ.7లక్షలతో నిర్మించనున్న షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శనివారం భూమి పూజ చేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా భక్తులు ఇచ్చిన విరాళాలకు సంబంధించి మిగిలిన డబ్బుతో షెడ్ నిర్మిస్తున్నారు.

మాట తప్పని నేత జగనన్న

బద్వేలు అర్బన్ : ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి మాటతప్పని నేతగా జగనన్న నిలిచారని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరైన 110 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, వైస్‌చైర్మన్ ఎస్.సుబ్బారెడ్డి, యద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆళ్ళగడ్డ బ్రాంచ్, చిరునామా: టి.బి.రోడ్, ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా, అం.ప్ర-518543. ఫోన్ నం. 08519-220050.
Mail ID: ubin0800201@unionbankofindia.bank

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

Ref: 00201/001/2023-24

తేది: 26-12-2023 ప్రదేశం : ఆళ్ళగడ్డ

క్ర సం.	చిరునామాతో రుణగ్రహీత పేరు Mr./Ms.	క్ర సం.	చిరునామాతో రుణగ్రహీత పేరు Mr./Ms.	క్ర సం.	చిరునామాతో రుణగ్రహీత పేరు Mr./Ms.	క్ర సం.	చిరునామాతో రుణగ్రహీత పేరు Mr./Ms.
1	పెద్దిరెడ్డి కొండారెడ్డి తండ్రి పి.నరసింహా రెడ్డి, పాతకందుకూరు, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	2	నాగ ఆనంద్, యస్.వి.నగర్, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	3	మొబ్బు నరసింహా రావు తండ్రి చిన్న ఓబులపతి డో.నెం: 9-16-25/ఎ ఎస్.వి.నగర్, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	4	అట్ల వేణుగోపాల్ రెడ్డి, పాతురు వీధి, ఆళ్ళగడ్డ పోస్ట్ మరియు మండలం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
5	వై.తిరుపతి రెడ్డి కొత్తపాల ఆళ్ళగడ్డ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	6	షేక్ నూర్ బాషా తండ్రి మహబూబ్ బాషా ఇ.నెం: 1-3-45 రామదాసు వీధి ఆళ్ళగడ్డ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	7	జాగటి నారాయణ స్వామి తండ్రి జాగటి వెంకటసుబ్బయ్య ఇ.నెం: 1-5 పొన్నాపురం గ్రా॥ నంద్యాల మం॥, అయ్యలూర్ అం.ప్ర-518502	8	షేక్ హుసేన్ బాషా ఇ.నెం: 1-2-17, కందుకూరు రోడ్ ఆళ్ళగడ్డ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
9	హెచ్. రామారావు ఇ.నెం: 1-4-29 ఎస్.వి.ప్యాలెస్ వీధి ఆళ్ళగడ్డ ఆళ్ళగడ, అం.ప్ర-518543	10	కె.అమర్‌నాథ్ రెడ్డి తండ్రి సి ఓబుల రెడ్డి ఇ.నెం: 3-143, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	11	తాళ్లపల్లి భానుప్రకాష్, ఇ.నెం: 3-8-115, రామాలయ వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	12	ఎస్.వీరమ్మ భర్త హుసేన్ రెడ్డి ఇ.నెం: 5-1-8, పాతురు వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
13	ఎస్.హుసేన్ రెడ్డి తండ్రి ఎస్.పెద్ద నంగి రెడ్డి ఇ.నెం: 5-320 పాత వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	14	కె.రామిరెడ్డి, తండ్రి దస్తగిరి రెడ్డి, ఎన్‌జిఓస్ కాలనీ, నంద్యాల అం.ప్ర.	15	వడ్డె పద్మావతి వెంకట నాగ లింగేశ్వరీ తండ్రి వి.పి.రామయ్య, ఇం.నెం: 7-4/ఎ, రుద్రవరం, ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర, మెయిన్ రోడ్, ఆళ్ళగడ్డ. అం.ప్ర-518594	16	శట్టిగారి శివశంకర్ రెడ్డి తండ్రి ఎస్. రోసి రెడ్డి ఇ.నెం: 1-2-34, కందుకూరు రోడ్, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
17	అన్నెపు రెడ్డి అంకి రెడ్డి నక్కలదిన్నె, రుద్రవరం మండలం, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518594	18	గుర్రపుగారి బాల ఓలమ్మ భర్త సుబ్బరాయుడు ఆళ్ళగడ్డ, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	19	కె.లక్ష్మయ్య తండ్రి కె.శివయ్య ఇ.నెం: 2-3-137-11ఎ నెర కరికల సత్రం, శ్రీశైలం అం.ప్ర-518101	20	చాకలి నరసింహుడు తండ్రి పామిలేటి ఇ.నెం: 2-10-19 బి.బి.బజార్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
21	ఎస్. చంద్ర కళావతి భర్త ఎస్ హుసేన్ రెడ్డి ఇ.నెం: 5-1-8 ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	22	చాకలి సుబ్బన్న సి నడిపి పుల్లయ్య ఉయ్యాలవాడ గ్రామం మరియు మండలం అం.ప్ర	23	టంగుటూరి మహబూబ్ బాషా తండ్రి హుసేనప్ప, ఇ.నెం: 7-3-30/4, బాలాజీ వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	24	కె.కుల్లాయప్ప తిరుపతి చిన్న బోధనం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
25	బెల్లం నాగరాజు తండ్రి సోలొమెన్ ఎస్ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ ఆళ్ళగడ్డ, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	26	నలిపెల నారాయణ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి భీమవరం గ్రామం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	27	గజ్జెల దస్తగిరమ్మ భర్త లక్ష్మిరెడ్డి, ఇ.నెం: 2-8, మందలూరు పోస్ట్, రుద్రవరం మం॥ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	28	ఎ చంద్రమౌలేశ్వర రెడ్డి తండ్రి ఎ లక్ష్మి రెడ్డి ఇ.నెం: 5-8-1, ఆళ్ళగడ్డ, అం.ప్ర.
29	గోపిరెడ్డి రవణమ్మ భర్త రామక్రిష్ణ రెడ్డి, కోటకందుకూరు ఆళ్ళగడ్డ, నంద్యాల అం.ప్ర-518543	30	దూదేకుల చిన్న హుసేని తండ్రి డి.బాల హుసేని ఇ.నెం: 3-7-39, రెవెన్యూ క్వాటర్స్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	31	వడ్డె సుబ్బ లక్ష్మమ్మ భర్త చిన్న రాముడు, ఇ.నెం: 7-4, పడమటి వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518594	32	నీరుకట్టు జయన్న తండ్రి మల్లయ్య ఇ.నెం: 11-243, ఆళ్ళగడ్డ అం.ప్ర-518543
33	మోగయ్య గారి దస్తగిరి తండ్రి చిన్న దస్తగిరి జంగాలపల్లి పెద్దముడియమ్ మండలం కడప అం.ప్ర	34	గుడిపల్లి భాస్కర్ తండ్రి జి శ్రీనివాసులు మైదుకూరు కడప అం.ప్ర.	35	చీకిరి చిన్న గరుడయ్య తండ్రి చీకిరి వెంకటన్న ఇం.నెం: 3-193 ఎస్.సి.కాలనీ, ముత్తలూరు పోస్ట్ నర్సాపురం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	36	షేక్ అక్బర్ బాషా తండ్రి యు జయబాబు చిత్రెనిపల్లి గ్రామం రుద్రవరం మండలం ఆళ్ళగడ్డ, అం.ప్ర
37	అట్ల చందమౌలేశ్వర రెడ్డి తండ్రి లక్ష్మి రెడ్డి ఇ.నెం: 5-8-1 పాత వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	38	క్రైపలక్ష్మి నారాయణ రామచంద్రప్రభు ఆళ్ళగడ్డ పోలీస్ వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	39	జిల్లెల్ల రాజ్యలక్ష్మి భర్త జె క్రిష్ణ మోహన్ డో.నెం: 9-17-97 విశ్వరూప కాలనీ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	40	గంధం ప్రభాకర్ రెడ్డి తండ్రి జి.సి.నాగిరెడ్డి ఆర్. కొత్తపల్లి గ్రామం రుద్రవరం మండలం ఆళ్ళగడ్డ, అం.ప్ర
41	కామిరెడ్డి చిన్న బాలి రెడ్డి తండ్రి కె. చిన్న రామిరెడ్డి ఇ.నెం: 9-17-68 విశ్వరూప నగర్ ఆళ్ళగడ్డ అం.ప్ర-518543	42	నంగలక్ష్మి కాంత రెడ్డి తండ్రి ఎస్.శివనాగిరెడ్డి ఇ.నెం: 2-98ఎ నందిపల్లి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	43	అట్ల రామిరెడ్డి తండ్రి కొండారెడ్డి ఆళ్ళగడ్డ, అం.ప్ర-516503	44	వడ్డె చిన్నరాముడు తండ్రి బాల కాశన్న ఇ.నెం: 7-4 రుద్రవరం మం॥ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
45	నారాయణ గారి సుబ్బయ్య శెట్టి తండ్రి ఎస్. వెంకటశెట్టి ఇ.నెం: 7-8-38 టి.బి.రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	46	మన్నె బాలిరెడ్డి తండ్రి గోవింద రెడ్డి ఇ.నెం: 3-31 పి.నాగిరెడ్డిపల్లె ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	47	షేక్‌నబీ రసూల్ తండ్రి ఫక్రుద్దీన్ ఇ.నెం: 1-2-295 రామలక్ష్మి కొట్టాలు 3వ వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	48	దూదేకుల సురేష్ తండ్రి లక్ష్మయ్య ఇ.నెం: 5-4-24 ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
49	సత్తిగారి మహేశ్వర రెడ్డి ఇ.నెం: 1-2-34 కందూకూర్ రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	50	జి.మురళీ తండ్రి రమణయ్య ఇ.నెం: 3-13-72 కుద్దు వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	51	షేక్ నబీరసూల్ తండ్రి ఫక్రుద్దీన్ డో.నెం: 1-2-295 రామలక్ష్మి కొట్టాలు, 3వ వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	52	అంగడిబాషా తండ్రి మహ్మద్‌హుసేన్ ఇ.నెం: 2-96 పెద్దచింతకుంట ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
53	ఆర్.వెంకట రెడ్డి తండ్రి ఆర్ రామిరెడ్డి ఇ.నెం: 2-66 కేతవరం, లక్ష్మీపేట్ చాపాడు మండలం కడప జిల్లా మైదుకూరు అం.ప్ర-516172	54	వంగాల పాప వీరా రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి జంగాలపల్లి కడప అం.ప్ర-518543	55	ఎద్దుల లక్ష్మీదేవి భర్త బాల నారాయణ రెడ్డి ఇ.నెం: 4-1, సూద్దపల్లె అం.ప్ర-516434	56	తలారి రామ్‌దాస్ తండ్రి టి యేసుదాస్ ఇ.నెం: 3-119 పాత కందుకూరు ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
57	ఉప్పు వెంకట సుబ్బయ్య తండ్రి ఉప్పు సుబ్బరాయుడు ఇ.నెం: 1-2-52 ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	58	కాకనూరు బాల దస్తగిరి రెడ్డి తండ్రి హుసేన్ రెడ్డి ఇ.నెం: 5-2-18, పాతురి వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	59	నిచ్చెనమెట్ల అనిల్‌కుమార్ తండ్రి నిచ్చెనమెట్ల సత్య నారాయణ ఇ.నెం: 3-13-60, కుద్దు వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	60	బండి శ్రీరాములు తండ్రి బండి చిన్న రాముడు ఇ.నెం: 1-14 నల్లగట్ల ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
61	ఎస్.ఎస్.నాగరాజ్ కుమార్ ఇ.నెం: 3-13-60 కుద్దు వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	62	గోన శాంతయ్య తండ్రి పొలయ్య ఇ.నెం: 9-2-106 ఎల్ ఎం కాంపౌండ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	63	చెరుకు తిరుపతి తండ్రి చెరుకు జయపాలు ఇ.నెం: 1-104, టి లింగందిన్నె గ్రామం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518594	64	షేక్ మస్తాన్ ఇ.నెం: 7-1-73/1 నెహ్రూ వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
65	మేకల మల్లికార్జున ఇ.నెం: 1-2-217, రామలక్ష్మి కొట్టాల్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	66	ముర్రిబోయిన శ్రీనివాసులు ఇ.నెం: 28-82-1 ఎన్‌జిఓస్ కాలనీ నంద్యాల. అం.ప్ర-518543	67	గుర్రం కుమారి భర్త రవి తేజ ఇ.నెం: 1-1139, కర్ణమయ్య వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	68	షేక్ బాషా తండ్రి షేక్ హుసేన్ సాబ్ ఇ.నెం: 1-2-22, భూమా భాస్కర్ రెడ్డి కాలనీ ఆళ్ళగడ్డ, అం.ప్ర-51854
69	నలిపెల రామ సుబ్బారెడ్డి పిసి కుంట, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	70	అట్ల శిరీష భర్త వేణుగోపాల్ రెడ్డి ఇ.నెం: 5-1-35-1, పాతురు వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	71	వడ్డె సరళాదేవి భర్త రామ క్రిష్ణుడు ఇ.నెం: 7-4/ఎ, అంజనేయ స్వామి ఆలయం దగ్గర, మెయిన్ రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	72	బండి లక్ష్మీదేవి భర్త బండి శ్రీరాములు ఇ.నెం: 1-14, నల్లగట్ల ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
73	ఒంటెద్దు శ్రీనివాసులు రెడ్డి ఇ.నెం: 1-5-26, లింగమయ్య వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర	74	జి. కిరణ్ కుమార్ తండ్రి జి.వెంకటయ్య ఇ.నెం: 3/24, ఆలమూరు, రుద్రవరం మం॥ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	75	షేక్ అబ్దుల్ గఫూర్ తండ్రి మాబు సాహెబ్ ఇ.నెం: 1-3-46, రామదాసు వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	76	నంద్యాల పెద్ద మల్లన్న తండ్రి నంద్యాల చిన్న మల్లన్న ఎస్‌సి కాలనీ తోడెండ్లపల్లి అం.ప్ర-518553
77	బద్రి క్రిష్ణమూర్తి పాతురు వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	78	కాకరాడ హుసేన్‌వలి తండ్రి హుసేన్ పీర డో.నెం: 1-72 ఆలమూరు ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	79	నులి అశోక్ తండ్రి నులి పెద్ద దిబ్బన్న డో.నెం: 1-2-405-3 రామలక్ష్మి కొట్టాలు ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	80	బండిఆత్మకూరు అశోక్ కుమార్ రెడ్డి తండ్రి శివశంకర్ రెడ్డి ఇ.నెం: 1-86, కూలురు కడప, అం.ప్ర-516359
81	ఎ నాగేశ్వర రెడ్డి వాల్మీకి వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	82	మద్దూరి సుబ్బరాయుడు తండ్రి ఎం. పెద్ద సుబ్బరాయుడు ఇ.నెం: 4-40, తిప్పారెడ్డి పల్లె రుద్రవరం మండలం అం.ప్ర-514843	83	శట్టిగారి లక్ష్మీదేవి భర్త ఎస్ నాగేశ్వర రెడ్డి డో.నెం: 1-2-34-1 కందుకూరు రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	84	షేక్ చిన్న లాలు తండ్రి హిమామ్‌షా ఇ.నెం: 7-7-1/12 కోవెలకుంట్ల రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
85	సత్తిగారి నాగిరెడ్డి ఇ.నెం: 1-2-34/3 కందుకూర్ రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	86	కుప్పిరెడ్డి రాధాదేవి భర్త కుప్పిరెడ్డి సుబ్బారెడ్డి ఇ.నెం: 8-129 ఎంవి నగర్ పెద్ద చింతకుంట ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	87	షేక్ జైనాబీ భర్త ఎస్ లాలు ఇ.నెం: 7-7-1 కోవెలకుంట్ల రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	88	సత్తిగారి నాగేశ్వర్ రెడ్డి కందుకూర్ రోడ్ ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543
89	జిల్లెల్ల క్రిష్ణమోహన్ తండ్రి జె.భాస్కర్ మూర్తి ఇ.నెం: 9-17-9-5-2 విశ్వరూప నగర్ ఇన్‌డోర్ స్టేడియం ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	90	నారెద్దుల శివ ప్రజిత్ రెడ్డి తండ్రి ఎస్ హుసేన్ రెడ్డి ఇ.నెం: 5-1-8, పాతూరు వీధి, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	91	పసుల నాగమల్లయ్య ఇ.నెం: 6-11-14, జమున వీధి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543	92	మల్లెల రామిరెడ్డి తండ్రి చిన్న నారాయణ రొండమయ్యపల్లి ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543

93 గుడలూరు మోహనాచారి తండ్రి గంగా చారి డో.నెం: 9-17-70/ఎ విశ్వరూప నగర్, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543.

గ్యారంటార్ మరియు చిరునామా :

94. ఎ.వి.రూరల్ వేర్‌హౌస్, పార్ట్‌నర్‌షిప్ సంస్థ, ఆర్.ఎస్.నం: 384 మరియు 385, ప్రస్తుతం 384/బి2ఎ1, 2-5, కడప రోడ్, ఆళ్ళగడ్డ, అం.ప్ర-518543.
95. అట్ల వెంకటసుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి మేనేజింగ్ పార్ట్‌నర్, ఇ.నం: 28/772/ఎ2/5 లలితానగర్, ఎన్‌జిఓ. కాలనీ, నంద్యాల జిల్లా అం.ప్ర-518155 మరియు ఇ.నం: 5-1-25 పాతురు వీధి ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా, అం.ప్ర-518543.
96. శ్రీమతి అట్ల రుక్మిణమ్మ భర్త అట్ల వెంకట సుబ్బారెడ్డి మేనేజింగ్ పార్ట్‌నర్, ఇ.నం: 28/772/ఎ2/5 లలితానగర్, ఎన్‌జిఓ. కాలనీ, నంద్యాల జిల్లా అం.ప్ర-518155 మరియు ఇ.నం: 5-1-25 పాతురు వీధి ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా, అం.ప్ర-518543.
97. అట్ల జాహ్నవి తండ్రి అట్ల వెంకట సుబ్బారెడ్డి గ్యారెంటర్, ఇ.నం: 28/772/ఎ2/5 లలితానగర్, ఎన్‌జిఓ. కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా అం.ప్ర-518155 మరియు ఇ.నం: 5-1-25 పాతురు వీధి ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా, అం.ప్ర-518543.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు

చిరునామాదారు వ.నెం. 1 నుండి 93 అయిన మీరు మా ఆళ్ళగడ్డ బ్రాంచ్ నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలను వినియోగించుకొని, బకాయిలు/వాయిదాలు/వడ్డీని చెల్లించుటలో/ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనారు. అందువలన ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నియమాల విషయంలో ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి, మీ ఖాతా/ఖాతాలు దిగువ తెలిపిన విధంగా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. 15-12-2023 నాటికి రూ.7,95,98,036.85కు నిరర్థక ఆస్తి ఖాతాలో బకాయిగా ఉన్నాయి.

పైన తెలిపిన ఖాతా/ఖాతాలకు సంబంధించి నం.1 నుండి 93 వరకు బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం వివరాలు దిగువ తెలిపిన విధంగా ఉన్నాయి. (రూపాయలలో)

క్ర సం.	రుణగ్రహీత పేరు	ఖాతా నెం.	సదుపాయం రకం	NPA తేది	బకాయి మొత్తం	వర్తింపచేయని వడ్డీ	అపరాధ వడ్డీ (సామాన్య)	వ్యయాలు/ ఛార్జీలు	మొత్తం బకాయిలు
1	షేక్ నబి రసూల్	002016030000388	RA026	24-07-2023	499000.00	69770.00	5961.00	0.00	574731.00
2	ఎ.చంద్రమౌళీశ్వరరెడ్డి	002016030000162	RA026	29-06-2023	341260.62	53713.00	0.00	0.00	394973.62
3	ఎ.నాగేశ్వర రెడ్డి	002016030000160	RA026	29-06-2023	480350.00	112619.50	16076.00	0.00	609045.50
4	ఎ.నాగేశ్వర రెడ్డి	002016030000161	RA026	29-06-2023	470000.00	113457.00	15735.00	0.00	599192.00
5	అంగడి బాష	002016030000247	RA026	01-02-2023	499000.00	90681.34	10775.00	0.00	600456.34
6	అంగడి బాష	002016030000254	RA026	01-02-2023	499000.00	90958.00	10611.00	0.00	600569.00
7	అన్నెపు రెడ్డి అంకిరెడ్డి	002030100572443	RA026	09-12-2023	533303.21	105310.00	7484.00	0.00	646097.21
8	అన్నెపు రెడ్డి అంకిరెడ్డి	002030100578641	RA026	09-12-2023	535325.86	94535.00	0.00	0.00	629860.86
9	అట్ల చంద్రమౌళీశ్వర రెడ్డి	002016030000156	RA026	29-06-2023	36919.58	6166.00	1242.00	0.00	44327.58
10	అట్ల రామిరెడ్డి	002030100419755	AGLKS	01-04-2023	479999.96	337261.00	0.00	0.00	817260.96
11	అట్ల శిరిష	002016030000236	RA026	19-12-2022	381550.02	47928.00	9470.00	0.00	438948.02
12	అట్ల శిరిష	002016030000255	RA026	19-12-2022	499350.00	90626.00	10615.00	0.00	600591.00
13	అట్ల వేణుగోపాల్ రెడ్డి	002016030000158	RA026	29-06-2023	499000.00	119901.46	16709.00	0.00	635610.46
14	అట్ల వేణుగోపాల్ రెడ్డి	002016030000164	RA026	29-06-2023	498314.92	121922.00	16649.00	0.00	636885.92
15	బద్రి క్రిష్ణమూర్తి	002016030000135	RA026	21-06-2023	499350.00	121020.09	16931.00	0.00	637301.09
16	బద్రి క్రిష్ణమూర్తి	002016030000159	RA026	21-06-2023	499350.00	120429.00	16713.00	0.00	636492.00
17	బండిఆత్మకూరు అశోక్‌కుమార్‌రెడ్డి	002016030000380	RA026	08-03-2023	144460.91	23266.91	0.00	0.00	167727.82
18	బండి లక్ష్మీదేవి	002016030000347	RA026	07-06-2023	499000.00	76852.76	7328.00	0.00	583180.76
19	బండి శ్రీరాములు	002016030000348	RA026	07-06-2023	499000.00	76928.96	7328.00	0.00	583256.96
20	బెల్లం నాగరాజు	002030100419843	AGLKS	01-04-2023	603801.00	218394.00	12654.00	0.00	834849.00
21	బెల్లం నాగరాజు	002030100435133	AGLKS	01-04-2023	626515.50	221409.00	7811.00	0.00	855735.50
22	చాకలి నరసింహుడు	002016030000249	RA026	01-02-2023	497992.00	90303.01	10775.00	0.00	599070.01
23	చాకలి నరసింహుడు	002016030000257	RA026	01-02-2023	481534.70	52022.00	10275.00	0.00	543831.70
24	చాకలి సుబ్బన్న	002030100435805	AGLKS	01-04-2023	627990.00	221833.00	7829.00	0.00	857652.00
25	చెరుకు తిరుపతి	002030100435841	AGLKS	01-04-2023	597374.00	267893.00	54019.00	0.00	919286.00
26	చీకిరి చిన్న గరుడయ్య	002016030000268	RA026	23-03-2023	189858.13	22053.00	4242.00	0.00	216153.13
27	దూదేకుల చిన్న హుసేని	002030100419667	AGLKS	01-04-2023	498912.00	333428.00	15802.00	0.00	848142.00
28	దూదేకుల సురేష్	002030100419074	AGLKS	01-04-2023	617825.00	215782.00	12950.00	0.00	846557.00
29	జి.కిరణ్ కుమార్	002016030000262	RA026	15-02-2023	499000.00	90766.03	10392.00	0.00	600158.03
30	జి.కిరణ్ కుమార్	002016030000266	RA026	15-02-2023	499000.00	90347.00	10201.00	0.00	599548.00
31	జి.మురళి	002030100435850	AGLKS	01-04-2023	597379.00	267926.00	54020.00	0.00	919325.00
32	గజ్జెల దస్తగిరమ్మ	002016030000293	RA026	06-04-2023	440000.00	50955.49	7953.00	0.00	498908.49
33	గంధం ప్రభాకర్ రెడ్డి	002030100234321	AGLKS	28-09-2022	14911.00	8889.00	400.00	0.00	24200.00
34	గోన సంతయ్య	002016030000129	RA026	21-06-2023	499000.00	121540.00	16927.00	0.00	637467.00
35	గోపిరెడ్డి రవణమ్మ	002030100428452	AGLKS	01-04-2023	595216.00	232171.00	9948.00	0.00	837335.00
36	గూడలూరు మోహనచారి	002030100521740	AGLKS	04-05-2023	499000.00	190851.00	20713.00	0.00	710564.00
37	గుడిపల్లి భాస్కర్	002030100467868	AGLKS	01-04-2023	196673.00	72023.00	28081.00	0.00	296777.00
38	గురం కుమారి	002030100435832	AGLKS	01-04-2023	285244.00	45360.00	17814.00	0.00	348418.00
39	గుర్రపుగారి బాల ఓలమ్మ	002030100465462	AGLKS	01-04-2023	222444.24	81597.00	31797.00	0.00	335838.24
40	హెచ్.రామరావు	002016030000251	RA026	01-02-2023	499000.00	90711.32	10775.00	0.00	600486.32
41	హెచ్.రామరావు	002016030000261	RA026	01-02-2023	499000.00	91328.00	10392.00	0.00	600720.00
42	జాగటి నారాయణస్వామి	002030100572744	RA026	07-12-2023	535396.22	98284.00	0.00	0.00	633680.22
43	జాగటి నారాయణస్వామి	002030100572753	RA026	07-12-2023	535477.00	98305.00	0.00	0.00	633782.00
44	జిల్లెల్ల క్రిష్ణ మోహన్	002030100572142	RA026	08-12-2023	381841.51	84635.00	2988.00	0.00	469464.51
45	జిల్లెల్ల క్రిష్ణ మోహన్	002030100572559	RA026	08-12-2023	535670.00	98187.00	0.00	0.00	633857.00
46	జిల్లెల్ల రాజ్యలక్ష్మి	002030100572601	RA026	09-12-2023	515252.28	94441.00	0.00	0.00	609693.28
47	కె.అమర్‌నాథ్ రెడ్డి	002016030000245	RA026	25-01-2023	509775.00	71819.71	1668.00	0.00	583262.71
48	కె.అమర్‌నాథ్ రెడ్డి	002016030000256	RA026	25-01-2023	499000.00	90275.00	9985.00	0.00	599260.00
49	కె.కుల్లాయప్ప	002030100435355	AGLKS	01-04-2023	583487.00	283569.00	25703.00	0.00	892759.00
50	కె.లక్ష్మయ్య	002030100436202	AGLKS	01-04-2023	583439.00	281245.00	59090.00	0.00	923774.00
51	కె.రామిరెడ్డి	002030100428832	AGLKS	01-04-2023	580793.00	256980.00	57646.00	0.00	895419.00
52	క్రైప లక్ష్మి నారాయణ	002030100572151	RA026	08-12-2023	494416.24	98486.00	7604.00	0.00	600506.24
53	క్రైప లక్ష్మి నారాయణ	002030100572203	RA026	08-12-2023	535572.00	98335.00	0.00	0.00	633907.00
54	కాకనూరు బాల దస్తగిరిరెడ్డి	002016030000241	RA026	17-01-2023	499000.00	92514.03	11185.00	0.00	602699.03
55	కాకనూరు బాల దస్తగిరిరెడ్డి	002016030000250	RA026	17-01-2023	499000.00	91782.79	10775.00	0.00	601557.79
56	కాకరాడ హుసేన్‌వలి	002016030000260	RA026	15-02-2023	499000.00	90909.66	10392.00	0.00	600301.66
57	కామిరెడ్డి చిన్న బాలిరెడ్డి	002030100572610	RA026	09-12-2023	535123.53	103320.00	5001.00	0.00	643444.53
58	కుప్పిరెడ్డి రాధా దేవి	002030100417960	AGLKS	01-04-2023	579448.85	180202.00	12145.00	0.00	771795.85
59	మద్దూరి సుబ్బరాయుడు	002030100418941	AGLKS	01-04-2023	585705.50	211959.00	83597.00	0.00	881261.50
60	మల్లెల రామిరెడ్డి	002030100572762	RA026	08-12-2023	535328.28	98374.00	0.00	0.00	633702.28
61	మన్నె బాలిరెడ్డి	002016030000435	RA026	15-09-2023	499000.00	62260.32	4594.00	0.00	565854.32
62	మేకల మల్లికార్జున	002030100416086	AGLKS	01-04-2023	616032.50	220792.00	12912.00	0.00	849736.50
63	మేకల మల్లికార్జున	002030100463932	AGLKS	01-04-2023	593698.00	218423.00	85085.00	0.00	897206.00
64	మొబ్బు నరసింహ రావ్	002030100572717	RA026	09-12-2023	525669.80	96352.00	0.00	0.00	622021.80
65	మోగయ్యగారి దస్తగిరి	002016030000237	RA026	28-12-2022	499000.00	93744.32	11732.00	0.00	604476.32
66	మోగయ్యగారి దస్తగిరి	002016030000244	RA026	28-12-2022	499000.00	92810.00	10966.00	0.00	602776.00
67	మురిబోయిన శ్రీనివాసులు	002016030000259	RA026	15-02-2023	499000.00	90696.31	10392.00	0.00	600088.31
68	మురిబోయిన శ్రీనివాసులు	002016030000264	RA026	15-02-2023	499000.00	90346.00	10201.00	0.00	599547.00
69	ఎస్.చంద్ర కళావతి	002030100572531	RA026	09-12-2023	534768.42	98019.00	0.00	0.00	632787.42
70	ఎస్.చంద్ర కళావతి	002030100572647	RA026	09-12-2023	535673.00	98187.00	0.00	0.00	633860.00
71	ఎస్.హుసేన్ రెడ్డి	002030100572452	RA026	09-12-2023	535671.00	98187.00	0.00	0.00	633858.00
72	ఎస్.హుసేన్ రెడ్డి	002030100572489	RA026	09-12-2023	465988.97	92802.00	4324.00	0.00	563114.97
73	ఎస్.వీరమ్మ	002030100572674	RA026	09-12-2023	465679.00	88770.00	0.00	0.00	554449.00
74	ఎస్.వీరమ్మ	002030100572683	RA026	09-12-2023	456438.43	93386.00	4227.00	0.00	554051.43
75	నాగ ఆనంద్	002030100579224	RA026	04-09-2023	489668.60	107595.00	0.00	0.00	597263.60
76	నంద్యాల పెద్ద మల్లన్న	002016030000338	RA026	08-03-2023	475000.00	67290.50	7159.00	0.00	549449.50
77	నారాయణగారి సుబ్బయ్యశెట్టి	002016030000183	RA026	16-07-2023	499000.00	117750.61	16244.00	0.00	632994.61
78	నారాయణగారి సుబ్బయ్యశెట్టి	002016030000184	RA026	16-07-2023	499000.00	117951.00	16244.00	0.00	633195.00
79	నరెద్దుల శివ ప్రజిత్ రెడ్డి	002030100557198	RA026	28-08-2023	434536.61	95758.00	2658.00	0.00	532952.61
80	నీరుకట్లు జయన్న	002016030000131	RA026	21-06-2023	444119.66	109214.00	15226.00	0.00	568559.66
81	నిచ్చెనమెట్ల అనిల్ కుమార్	002030100525968	AGLKS	28-05-2023	499000.00	182866.00	20713.00	0.00	702579.00
82	ఎస్.ఎస్.నాగరాజ్ కుమార్	002030100525977	AGLKS	28-05-2023	499000.00	182966.00	20713.00	0.00	702679.00
83	నూలి అశోక్	002016030000128	RA026	21-06-2023	197533.71	33446.00	6708.00	0.00	237687.71
84	నూలి అశోక్	002016030000153	RA026	21-06-2023	480000.00	116111.00	16118.00	0.00	612229.00
85	ఒంటెద్దు శ్రీనివాసులు రెడ్డి	002030100574335	RA026	17-12-2022	525936.60	101765.00	19562.00	0.00	647263.60
86	పసుల నాగమల్లయ్య	002030100572771	RA026	08-12-2023	347872.84	89580.00	6025.00	0.00	443477.84
87	పెద్దిరెడ్డి కొండారెడ్డి	002016030000382	RA026	24-07-2023	499000.00	70141.00	6043.00	0.00	575184.00
88	పెద్దిరెడ్డి కొండారెడ్డి	002016030000383	RA026	24-07-2023	499000.00	69937.79	6043.00	0.00	574980.79
89	ఆర్.వెంకట్ రెడ్డి	002016030000305	RA026	10-10-2023	286597.00	37410.91	0.00	0.00	324007.91
90	నలిపెల నారాయణరెడ్డి	002030100463738	AGLKS	31-03-2023	27168.00	31205.00	1030.00	0.00	59403.00
91	నలిపెల రామసుబ్బారెడ్డి	002016030000346	RA026	07-06-2023	499000.00	76201.73	7328.00	0.00	582529.73
92	నలిపెల రామసుబ్బారెడ్డి	002016030000384	RA026	07-06-2023	499000.00	69725.00	6043.00	0.00	574768.00
93	నంగ లక్ష్మికాంత రెడ్డి	002016030000253	RA026	01-02-2023	499000.00	91060.53	10775.00	0.00	600835.53
94	నంగ లక్ష్మికాంత రెడ్డి	002016030000263	RA026	01-02-2023	499000.00	91328.00	10392.00	0.00	600720.00
95	సత్తిగారి నాగిరెడ్డి	002030100572373	RA026	08-12-2023	534872.32	103318.00	5001.00	0.00	643191.32
96	సత్తిగారి నాగిరెడ్డి	002030100572391	RA026	08-12-2023	535072.00	98311.00	0.00	0.00	633383.00
97	సత్తిగారి మహేశ్వరరెడ్డి	002030100572692	RA026	31-12-2022	556545.57	61020.00	7977.00	0.00	625542.57
98	సత్తిగారి మహేశ్వరరెడ్డి	002030100572708	RA026	31-12-2022	578656.00	63332.59	8290.00	0.00	650278.59
99	సత్తిగారి నాగేశ్వరరెడ్డి	002030100572629	RA026	08-12-2023	535674.00	98188.00	0.00	0.00	633862.00
100	సత్తిగారి నాగేశ్వరరెడ్డి	002030100572638	RA026	08-12-2023	335689.14	81838.00	5738.00	0.00	423265.14
101	సత్తిగారి శివశంకర్ రెడ్డి	002016030000130	RA026	21-06-2022	499000.00	121540.00	16927.00	0.00	637467.00
102	సత్తిగారి శివశంకర్ రెడ్డి	002030100579835	RA026	21-06-2023	533980.30	98630.00	18739.00	0.00	651349.30
103	సత్తిగారి లక్ష్మిదేవి	002030100572179	RA026	08-12-2023	532241.04	98620.00	815.00	0.00	631676.04
104	షేక్ అక్బర్ బాష	002016030000132	RA026	21-06-2023	499000.00	119310.76	16927.00	0.00	635237.76
105	షేక్ అక్బర్ బాష	002016030000154	RA026	21-06-2023	489996.00	118507.00	16451.00	0.00	624954.00
106	షేక్ అబ్దుల్ గఫూర్	002030100572416	RA026	08-12-2023	535625.66	98463.00	0.00	0.00	634088.66
107	షేక్ బాష	002016030000406	RA026	18-08-2023	499000.00	65964.08	5359.00	0.00	570323.08
108	షేక్ బాష	002016030000436	RA026	18-08-2023	499000.00	63183.00	4594.00	0.00	566777.00
109	షేక్ చిన్న లాలు	002016030000397	RA026	10-06-2023	499000.00	68802.32	7246.00	0.00	575048.32
110	షేక్ చిన్న లాలు	002016030000409	RA026	10-06-2023	499000.00	66285.00	5332.00	0.00	570617.00
111	షేక్ హుసేన్ బాష	002030100572434	RA026	08-12-2023	535586.15	98393.00	0.00	0.00	633979.15
112	షేక్ జైనాబీ	002016030000396	RA026	04-08-2023	499000.00	67059.20	5742.00	0.00	571801.20
113	షేక్ జైనాబీ	002016030000408	RA026	04-08-2023	499000.00	66779.00	5332.00	0.00	571111.00
114	షేక్ మస్తాన్	002016030000354	RA026	08-06-2023	499000.00	77037.00	7301.00	0.00	583338.00
115	షేక్ మస్తాన్	002016030000387	RA026	08-06-2023	499000.00	69366.00	5961.00	0.00	574327.00
116	షేక్ నబి రసూల్	002016030000385	RA026	24-07-2023	499000.00	69323.19	6043.00	0.00	574366.19
117	షేక్ నూర్ బాష	002030100572726	RA026	09-12-2023	534872.66	98144.00	0.00	0.00	633016.66
118	షేక్ నూర్ బాష	002030100572735	RA026	09-12-2023	535631.15	98377.00	0.00	0.00	634008.15
119	టంగుటూరి మహబూబ్ బాష	002016030000242	RA026	18-01-2023	499000.00	92663.66	11157.00	0.00	602820.66
120	తలారి రామదాస్	002016030000389	RA026	27-07-2023	490000.00	68538.00	5850.00	0.00	564388.00
121	తలారి రామదాస్	002016030000390	RA026	27-07-2023	499000.00	69799.21	5961.00	0.00	574760.21
122	తల్లపల్లి భానుప్రకాష్	002030100538254	RA026	09-06-2023	319407.02	72015.00	2970.00	0.00	394392.02
123	ఉప్పు వెంకట సుబ్బయ్య	002016030000258	RA026	15-02-2023	499000.00	90993.31	10392.00	0.00	600385.31
124	ఉప్పు వెంకట సుబ్బయ్య	002016030000267	RA026	15-02-2023	499000.00	90349.00	10201.00	0.00	599550.00
125	వడ్డె చిన్న రాముడు	002016030000192	RA026	20-07-2023	330000.00	75581.09	10670.00	0.00	416251.09
126	వడ్డె చిన్న రాముడు	002016030000229	RA026	20-07-2023	199000.00	36034.00	0.00	0.00	235034.00
127	వడ్డె చిన్న రాముడు	002016030000269	RA026	20-07-2023	450000.00	68728.00	0.00	0.00	518728.00
128	వడ్డె పద్మావతి వెంకట నాగలింగేశ్వరి	002016030000299	RA026	13-04-2023	487000.00	74093.04	1721.00	0.00	562814.04
129	వడ్డె సరళా దేవి	002016030000296	RA026	12-04-2023	140835.82	42419.82	0.00	0.00	183255.64
130	వడ్డె సుబ్బ లక్ష్మమ్మ	002016030000298	RA026	13-04-2023	487000.00	81195.86	8620.00	0.00	576815.86
131	వంగాల పాప వీరారెడ్డి	002016030000239	RA026	19-12-2022	499000.00	93791.53	11349.00	0.00	604140.53
132	వంగాల పాప వీరారెడ్డి	002016030000246	RA026	19-12-2022	499000.00	85343.00	10966.00	0.00	595309.00
133	వై.తిరుపతి రెడ్డి	002016030000240	RA026	11-01-2023	434100.53	18969.00	1338.00	0.00	454407.53
134	వై.తిరుపతి రెడ్డి	002016030000243	RA026	11-01-2023	499000.00	92923.00	10966.00	0.00	602889.00
135	ఎద్దుల లక్ష్మిదేవి	002030100322680	AGLKS	30-05-2022	363143.55	172656.00	15044.00	0.00	550843.55
	మొత్తం				63883911.11	14264512.74	1449613.00	0.00	79598036.85

బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాలు లేదా బకాయి కాబోయే మొత్తాలు తిరిగి చెల్లింపుకు హామీ నిమిత్తం, శ్రీ అట్ల వెంకట సుబ్బా రెడ్డి & MS అట్ల జాహ్నవి 10-05-2019న MODTD డాక్యుమెంట్లను అమలు చేశారు. మరియు దిగువ తెలిపిన రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించారు. **దిగువ తెలిపిన స్థిరాస్తుల మార్టిగేజ్**

క్రమ సంఖ్య / ఆస్తి వివరాలు :

1. శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డికి చెంది ఉండి ఆళ్ళగడ్డ, కడప-కర్నూలు హైవే, NH-18, కందుకూర్ రోడ్, దిగువ RS నం.లలో వాణిజ్య భూమి భవనం ఆస్తి (A.V. రూరల్ వేర్ హౌస్ గోడౌన్, ఆఫీస్ రూమ్, వాచ్‌మెన్ రూమ్) యొక్క EM :
   R.S.No. - Extent in Acres: 384/B2A1:0.93 ఎకరాలు, 384/B2B1:1.51 ఎకరాలు, 384/B2C1:0.08 ఎకరాలు, 385/2:0.95 ఎకరాలు, **Total 3.47**ఎకరాలు. **సేల్ డీడ్ నం.2301/1995 తేది: 31-08-1995.** **సరిహద్దులు: తూర్పు:** కెనాల్, **పశ్చిమం:** ఎన్‌హెచ్ రోడ్, **ఉత్తరం:** అట్ల వెంకట సుబ్బారెడ్డి భూమి, **దక్షిణం:** రోడ్.
2. శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డికి చెంది ఉండి ఆళ్ళగడ్డ, కడప-కర్నూలు హైవే, ఎన్‌హెచ్-18, కందుకూర్ రోడ్, RS No.384/B2A1 పైకి వద్ద గల భూమి & వాణిజ్య భవనం యొక్క EM. **R.S.No, Extent in Acres:**384/B2A1 0.70. ఎకరాలు. **సేల్ డీడ్ నం.2296/1995 తేది: 30.08.1995.**
   సరిహద్దులు: తూర్పు: టి. వెంకటసుబ్బయ్య భూమి, **పశ్చిమం:** రోడ్డు, **ఉత్తరం:** శ్రీ అట్ల వెంకటసుబ్బారెడ్డి భూమి, **దక్షిణం:** రోడ్డు.
3. Ms. అట్ల జాహ్నవి D/o అట్ల వెంకట సుబ్బారెడ్డికి చెందిన నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, ఆళ్లగడ్డ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, ఆళ్లగడ్డ గ్రామం మరియు టౌన్ మరియు మండలం గ్రామ పరిధిలోని ఎవి ఫంక్షన్ హాల్ ప్రక్కన గల దిగువ తెలిపిన సర్వే నంబర్లలోని వ్యవసాయేతర భూమి ఇఎం ఎక్స్‌టెన్షన్
   R.S.No. /Extent in Acres: 53/2 Full:0.34ఎకరాలు, 54/A1 Full:0.47 ఎకరాలు, 54/A3 Full:2.95 ఎకరాలు, 54/B2 Full:0.54 ఎకరాలు, 55/1B Full:1.64 ఎకరాలు, 55/2B Full :4.47 ఎకరాలు, 56/1 Full:0.58 ఎకరాలు, 57/1 Full:5.58 ఎకరాలు, 376/1 Full:3.65 ఎకరాలు, 377/1 Full :9.78 ఎకరాలు, 378 Full :0.13 ఎకరాలు, 379/1 Full :0.90 ఎకరాలు, 380 Full :0.78 ఎకరాలు, 381 Full :0.48 ఎకరాలు, మొత్తం: **32.29** ఎకరాలు. **సేల్ డీడ్ నం.5066/2011, తేది: 29.11.2011.**
   సరిహద్దులు: తూర్పు: వెలుగు స్కూల్ రోడ్డు, **పశ్చిమం:** రోడ్డు, **ఉత్తరం:** అట్ల రుక్మిణమ్మ భూమి, **దక్షిణం:** కాలువ మరియు అట్ల వెంకట సుబ్బారెడ్డి భూమి.

తాకట్టు పెట్టిన చరాస్తి వివరణ : రుణ సౌకర్యాలను సెక్యూర్ చేసుకొనుటకు పైన తెలిపిన సదరు రుణగ్రహీతలచే డిపాజిట్ చేయబడిన మరియు సొంతమైన వ్యవసాయ ఉత్పత్తి.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) లోని నిబంధనల ప్రకారం మీచే వ్రాసుకోబడిన రుణ పత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం మొత్తం. రూ.7,95,98,036.85/- తోపాటు కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చార్జీలను ఈ నోటీసు అందిన ప్రకటన ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీ రుణ బాధ్యతలను పూర్తిగా చెల్లించ వలసిందిగా మిమ్మల్ని ఇందుమూలంగా కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలను జప్తు చేసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన మీదట బ్యాంకు సమ్మతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలతో వ్యవహరించడం నుండి విక్రయించడం నుండి మీరు నిరోధించబడ్డారు/నివారించబడ్డారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్(8) లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

మీ విధేయులు అధీకృత అధికారి